# నాకూ అమ్మ ఉంది

బొడసువ చిలావ్వా



పోస్ట్ కేకతో చదువుతున్న పుస్తకాన్ని బల్ల మీద పెట్టి బయటికి వచ్చింది శారద. పోస్ట్ మాన్ చేతిలోని కవరు తీసుకొని ఆత్రంగా చదివి సంతోషాన్ని పట్టలేక "నాన్నా" అంటూ తండ్రి మంచం దగ్గరకు ఒక్క పరుగున వచ్చింది.

"ఏమిటమ్మా? ఆ హడావిడి! ఎవరు వ్రాశారు ఉత్తరం?" అన్నారు తండ్రి గౌరీపతి "నాన్నా"..

"ఏమిటి చెప్పమ్మా?"

"నువ్వు ఏమి అననంటె చెబుతాను"

"చెప్పు ఏమీ అనను"

"నీతో చెప్పకుండా ఒక పని చేసాను నాన్నా" భయంగా గౌరీపతి వైపు చూస్తూ అంది శారద.

"అవ్వా! ఏమిటదీ?" సాలోచనగా అన్నాడు గౌరీపతి.

"నాన్నా! ఆ మధ్య ఒక పేపర్లో నాలుగు సంవత్సరాల పాపకి ఆయా కావాలని వేశారు. దానికి నా అర్హతలు వ్రాసి పంపాను. వాళ్ళు నన్ను వెంటనే రమ్మని వ్రాశారు"

"శారదా! ఎందుకంత తొందర పడ్డావు? నాతో మాటమాత్రమైనా చెప్పకుండ ఎందుకు చేశావు తల్లీ?" బాధగా అన్నాడు చదవటం పూర్తి చేసి.

"ఇంతకంటె యింకేం చేయను. టీచర్ ట్రైనింగ్‌కి వెడ్తానంటె వద్దన్నావు. పోనీ నర్సు ట్రైనింగ్......"

"శారదా! ఆమాట అనవద్దని నీకెన్నిసార్లు చెప్పాను. ఆ మాటే పదేపదే అంటూ నన్నెందుకు చిత్రహింస చేస్తావు?" బాధతో వాణికిపోతూ అన్నాడు గౌరీపతి.

"నీ మనస్సు బాధ పెట్టాలని కాదు నాన్నా! నేనన్నది. నువ్వుపడే బాధ చూడలేక అన్నాను. నువ్వు ఎన్నాళ్ళు యిలా పిల్లలకి చదువు చెబుతావు. నీకు వయస్సు వస్తోంది. శక్తి తగ్గిపోతోంది. దానికి తోడు ఆరోగ్యంకూడా సరిగా లేదు. ఒక పసిపాపను ఆప్యాయంగా లాలించటం తప్పా!? చెప్పు నాన్నా! నేను చేసినపని తప్పా?" వచ్చే కన్నీటిని ఆపుకుంటూ అంది.

"చూడు శారదా."

"నాన్నా నీ మాటకి ఎన్నడూ ఎదురు చెప్పలేదు. ఈ ఒక్కసారి నా కోరిక తీర్చవా? యింక నిన్ను ఏమీ కోరను" తండ్రి చేతులు పట్టుకొని ప్రార్థిస్తూ అంది.

"సరే అట్లాగే వెళ్ళిరా" కవరు శారద చేతిలో పెడుతూ అన్నారు గౌరీపతి. కవరు అందుకుని తండ్రిమాటలు నమ్మలేక నిజమా అన్నట్లు తండ్రి ముఖంలోకి కళ్ళు పెద్దవిచేసి చూస్తూ నిలబడింది శారద.

"నా మాట నీకు నమ్మకంలేదా శారదా! మనస్ఫూర్తిగా అంటున్నాను. నాకు కొడుకువైనా కూతురువైనా నీవ్వేగా! నీ మాట కాదనను. ఈ వయస్సులో నాకు శ్రమ తగ్గిస్తానంటే కాదనను. అంతకంటే నాకు కావలసింది ఏముంది చెప్పు" ఆప్యాయంగా శారద తల నిముడుతూ అన్నాడు గౌరీపతి.

సంతోషంతో ఆనందబాష్పాలు కార్చిందిశారద.

* * *

నలిగిన బట్టలతో చెదరిన ముంగురులతో, అలసిన ముఖంతో ఒక పసిపాపకి ఆటపాటలు నేర్పే ఆయాగా అప్పుడే రైలు దిగి, డాక్టర్ మాధవరావు యింట్లో అడుగు పెట్టింది శారద.

తనకి ఒక గది చూపించింది పనిమనిషి మహలక్ష్మి. అందులో తన సామాను పెట్టుకొని కాలకృత్యాలు తీర్చుకోటానికి బాత్రూంకి వెళ్ళింది. కాలకృత్యాలు తీర్చుకొని కాఫీ, టిఫిన్ తీసుకొని తన గదిలో కూర్చుంది శారద.

తనువచ్చినట్లు డాక్టరుగారికి ఎవ్వరూచెప్పలేదా? పాపగాని, డాక్టరుగారుకాని, వారి భార్యగాని ఎవ్వరూ కనిపించరేం? తను వచ్చినట్లు డాక్టరుగారికి తెలిసినా రాలేదా? లేక ఆయాతో యేం మాట్లాడాలని ఊరు కున్నారా? లేక నన్ను అవమానించటానికి పిలిపించారా? ఛీ యేమిటీ పాడు ఆలోచన. ఆయన అలాంటి వారయితే రమ్మని డబ్బుకూడా పంపిస్తారా? ఎక్కడికైనా వెళ్ళారేమో? మహలక్ష్మి పాపతల్లి, తండ్రుల సంగతి చెప్పదేం? పోనీ నేనే వెళ్ళి అడుగుతాను అనుకొని హాల్లోకి వచ్చింది శారద.

పచ్చగా, బొద్దుగా, నొక్కులజుట్టుతో రబ్బరు బొమ్మలాగావున్న నాలుగేళ్ళపాప కళ్ళు నలుపు కుంటూ మేడమెట్ల దగ్గర నిలబడింది.

పాపను చూసి ఆశ్చర్యపోయింది శారద. ఎక్కడినుంచో పాప నిద్రలేవటం అనుకొని అలాగే పాపని చూస్తూ నిలబడింది. ఎంత ముద్దుగావుంది! పాప రబ్బరు బొమ్మలాగ చక్కగా బొద్దుగా ఉంది.

గదిముందర నిలబడ్డ శారదను ఆపాదమస్తకం

ఆశ్చర్యంగా చూస్తూ నిలబడింది పాప. తనవైపే రెప్ప వాల్చకుండా చూస్తున్న పాపని చూసి చిరునవ్వు నవ్వుతూ దమ్మనట్టు చేతులు చాపింది శారద.

శారదవైపు భయంగా చూసి రెండడుగులు వెనక్కి నడిచింది పాప. శారద ఆశ్చర్యపోయింది పాపని చూసి.

"చూడండి పాపగోరు. ఆ యమ్మ పిలుస్తున్నారు వెళ్ళండి. ఆయమ్మ సాన మంచోరు. మీరంటె ఆరికి సాన ఇట్టం" పాపని బుజ్జగిస్తూ అంది పనిమనిషి మహాలక్ష్మి.

"మహాలక్ష్మి! నీ మాటలు అసలు వినకూడదు. మొన్న వొచ్చిన ఆయమ్మ మంచిది. ఆ యమ్మ చెప్పినట్టు వినమ్మనావు. ఆయమ్మ నన్ను ఎప్పుడూ తిట్టేది, కోపంవస్తే కొట్టేది. అసలు ఆయమ్మలు మంచివాళ్ళు కాదు. నాకు ఆయమ్మ వొద్దు. అమ్మే కావాలి" ఏడుస్తూ అంది పాప.

శారద హృదయం కరిగిపోయింది. పాప మాటలకి. పసిపాపమీద ఎందుకింత కక్ష. డబ్బు ప్రధానమైన వాళ్ళకి పసిహృదయాలు ఎలా అర్థమౌతాయి. అమాయకురాలైన పాపని ఎందుకల్లా శిక్షించాలి. పసిమనస్సులోని మచ్చ చెరపటం చాలా కష్టం. ఎంత కష్టమైనాసరే పాప మనస్సు మార్చాలి. పాపకి ఆయాలమీద వుండే భయాన్ని పోగొట్టాలి అని నిశ్చయించుకొని మెల్లగానడుస్తూ పాపదగ్గరకు వచ్చి "చూడు పాపా! నేను ఆ ఆయమ్మలాగా కొట్టను. తిట్టను. నువ్వు చాలా మంచిదానివి. నిన్ను నేనేం చెయ్యను. నాకు నువ్వంటె చాలా యిష్టం. నీ కోసం బొమ్మలు తెచ్చాను. మరి నా మాట వింటావా?" పాపని ఎత్తుకొని ముఖంమీద ముంగురులు పైకితోస్తూ చిరునవ్వుతో అంది శారద.

శారదను వింతగా చూస్తూ అల్లాగే అన్నట్టు తల వూపింది.

పాపని ముద్దు పెట్టుకొని లోపలికి వెళ్ళింది శారద.

లోపలికి వెళ్ళుతున్న శారద వంక ఆశ్చర్యంగా చూస్తూ నిలబడింది మహాలక్ష్మి. అయినా ఈ మోజు ఎన్నాళ్ళులే అనుకుంటూ లోపలికి వెళ్ళింది.

ఆ రోజు మొదలుకొని పాప పనులన్నీ తానే చూసుకుంటున్నది శారద. పాపకి శారద ఆయా అనే కంటె అమ్మ అంటేనే బాగుంటుంది. తల్లి ప్రేమ కరువైన పాపకి శారదవల్ల ఆ కొరత తీరింది.

శారద తండ్రిని విడిచి వచ్చి పదిహేను రోజులైంది. తండ్రిని కూడ తీసుకొని రావాలనివున్నది. కాని డాక్టరుగారిని తీసుకొని రావాలని నిశ్చయించుకొన్నది. మాధవరావుగారు తను వచ్చాక రెండుసార్లు కనిపించారు. వచ్చినరోజున హాల్లో పాపతో పాటు కాఫీ తాగుతున్నప్పుడు వెళ్ళి నమస్కారం చేసింది. ప్రతి నమస్కారంచేసి మౌనంగా తల వొంచుకుని వెళ్ళిపోయారు. తరువాత ఒకరోజు.

మధ్యాహ్నం ఒంటిగంటైంది. పాప హాల్లో బొమ్మలతో ఆడుకుంటున్నది. పాపని చూస్తూ కూర్చుంది శారద. అప్పుడే హాస్పటల్ నుండి ఇంటికి వచ్చారు డాక్టర్ మాధవరావు. తండ్రి రాకనుచూసి గబగబా తండ్రిదగ్గరకు వెళ్ళి "నాన్నా! నాన్నా! చూడు ఆయమ్మ ఎన్ని బొమ్మలు కొని పెట్టిందో! నాన్నా! ఆయమ్మ చాలా మంచిది. చూడు నా బొమ్మలు ఎంత బావున్నాయో!" అంటూ తండ్రిని చెయ్యిపుచ్చుకొని తీసుకొనివచ్చి బొమ్మలు చూపింది పాప.

"చాలా బాగున్నాయి. చక్కగా ఆడుకో" పాప బుగ్గలపై ముద్దుపెట్టుకొని వెనక్కి తిరిగి "పాప మీకు బాగా అలవాటు అయినట్టున్నదే. పేచీలు మానేసిందా?" పాప బొమ్మలవైపు చూస్తూ శారదను అడిగాడు మాధవరావు.

"ఆ! అలవాటైంది పేచీలు మానేసింది" తల వొంచుకొని జవాబు చెప్పింది.

మాధవరావు వాచీ చూసుకొని గబ గబా వంట యింట్లోకి వెళ్ళి అన్నం పెట్టుకొని తిని మళ్ళీ వెంటనే వెళ్ళిపోయాడు.

మాధవరావు ప్రవర్తన వింతగా తోచింది శారదకి. ఆయన భార్య ఏమైంది. ఎక్కడైనా ఉద్యోగం చేస్తున్నదా? లేక చచ్చిపోయిందా? ఛీ! ఏమిటీ పాడు ఆలోచన. ఆవిడ ఎక్కడఉన్నదో అని ఆలోచిస్తూ కుర్చీలో కూర్చుంది. అల్లా ఎంత సేపు కూర్చుందో, మహాలక్ష్మి కాఫీకి రమ్మనిపిలిచే దాకా అల్లా కూర్చుంది.

"మహాలక్ష్మి."

"ఏమిటి అమ్మగారు!"

"అయ్యగారు రోజు ఒంటిగంటకి అన్నానికి వస్తారా."

"అవునమ్మగారు."

"నేను వచ్చి యిన్నాళ్ళైంది కదా! అమ్మగారు ఒక్కరోజు కూడ కనపడరేం? అమ్మగారు ఈ ఊళ్ళో వుండరా?" తన సంశయాన్ని తెలియజేస్తూ అంది.

మహాలక్ష్మి బొంగురుపోయిన గొంతుతో "అమ్మగారు యింక కనపడరమ్మ. ఆ తల్లికి కూతురు ముద్దు ముచ్చట్లు చూసుకునే యోగం లేదమ్మా" కళ్ళు తుడుచుకుంటూ అంది.

"ఏమైంది ఆమెకి?" ఆదుర్దాగా అంది శారద.

"ఏడాది క్రితం అమ్మగారు పోయినారు. అప్పటికి పాపకి మూడేళ్ళు. తెలిసి తెలియని వయస్సు పాప అమ్మగారికోసం ఏడ్చేది. కారణం తెలియకుండా దేనికో దానికోసం పేచీలు పెడుతూ ఏడుస్తా వుండేది. అయ్యగారు పాపకోసం ఆరునెల్లు ఆసిపటల్‌కి ఎల్లటంకూడ మానేసినారు. రేత్రింబవళ్ళు పాపతో గడిపేవోరు. అయ్యగారు పాపని ఎంతో గారాబంగా చూసేవోరు. దానితో పేచీలు మరీ ఎక్కువైనాయి. అయ్యగారి నేయితులు సలహాతో పాపకి ఆయాని పెట్టి మళ్లీ ఆసిపిటల్‌కి ఎల్లటం మొదలెట్టారు. కాని ...

ఆ వొచ్చిన ఆయా సానా పెద్దది. పాప పెట్టే పేచీలు భరించలేక పాపమీద రెండు, మూడుసార్లు చెయ్యి చేసుకుంది. అప్పటి నుండి పాపకి ఆయా అంటె భయం. ఆయా వొచ్చిన పది రోజులకే తిరుగుబండి ఎక్కింది. తరువాత మీరు వచ్చారు."

"మహాలక్ష్మి! అమ్మగారి ఫోటో ఎక్కడా కనిపించదేం?" ఆశ్చర్యంగా అడిగింది శారద.

"అమ్మగారి ఫోటోచూసి పాప మరీ గోలచేసేది. 'అమ్మ కావాలి. అమ్మని తీసుకురా. నన్ను అమ్మ దగ్గరకు తీసుకొని పో' అని ఒకటే ఏడుపు. అయ్యగారిని ఏ పని చేయనిచ్చేది కాదు. ఎప్పుడు ఏదో పేచీ. 'అమ్మా! అమ్మా!' అని ఒకటె ఏడుపు. మా దగ్గరకు వచ్చేది కాదు. అయ్యగారి పరిస్థితి చూస్తే జాలేసేది. 'అమ్మ ఏది?' అని పాప అడిగినప్పుడు అయ్యగారు పాపకి సమాధానం చెప్పలేక కంటనీరు పెట్టేవారు. పాపకి అమ్మని మరిపించాలని ఎన్నో ప్రయత్నాలు చేసారు. అమ్మగారి ఫోటో కనపడకుండా చేసారు అందుకే.

ఒకరోజు పాప అమ్మ కోసం ఏడ్చి, ఏడ్చి మధ్యాన్నం మూడుగంటలకి నిద్రపోయింది. ఆరోజు అయ్యగారు అన్నం తినలేదు. నేను ఎన్నిసార్లు బతిమాలినా వినలేదు. పాపకోసమైనా మీరు అన్నం తినాలి అని నేను ఎన్నిసార్లు చెప్పినా వినలేదు.

'మహాలక్ష్మి! నేను పాపని ఎల్లా పెంచను? పాప పెంకితనం మరీ ఎక్కువైపోతున్నది. ఒక్క మాటకూడ వినటం లేదు. పాపని నాకు అప్పజెప్పి తనదారి తను చూసుకుంది. నేను పాపని ఎల్లా పెంచి పెద్దచెయ్యను మహాలక్ష్మి? ఎన్ని చేసినా పాప తల్లిని మరవటం లేదు. నేను కూడా ఆనాడే పోతే నాకు యింత బాధ ఉండేది కాదు.' అంటూ అయ్యగారు కంట నీరు పెట్టుకున్నారు. ఎప్పుడూ

# ఏది నిజం?

(15 వ పేజీ తరువాయి)

ప్రాతిపదికగనున్న విద్యా వ్యాసంగం ఇన్నివేల సంవత్సరములు మనగలగడం కూడ అసంభవమే"

చార్వాకులు కేవలం బ్రహ్మవాద సూత్రముల నెదిరించుటతోనే సంతృప్తి చెందలేదు. జీవితాన్ని సుఖమయం జేసుకొనుట కవసరమైన శాస్త్రవిజ్ఞానమును సాధించుటకై తీవ్రకృషి జేసిరి. అట్టి కృషిని గురించి దక్షిణరంజన్‌శాస్త్రిగారిట్లనిరి :

"పండితులను పామరులనుకూడ లోకాయతికు లాకర్షించ గలిగినందువలన, పాడిపంటలను, సిరిసంపదలను వృద్ధిజేసుకొనుటకై ప్రజలందరూ ఒక్కుమ్మడిగా నడుములు బిగించిరి. తత్ఫలితముగా శాస్త్రవిజ్ఞానము, కళలుకూడ వృద్ధి జెంద సాగినవి."

లోకాయత దర్శనం, ఇంతటి చారిత్రక పాత్ర వహించినందువలననే, వేదములతోబాటు చార్వాక దర్శనమునుకూడ అధ్యయనం చేయవలెనని, పాలకులైన రాజులను కౌటిల్యు డాదేశించెను.

*

నాతో ఒక్కమాట కూడ మాట్లాడని అయ్యగారు. ఎంతో గాంభీర్యంగా ఉండేవారు. ఆరు కంటనీరు పెట్టుకునే సరికి నాగుండె తరుక్కుపోయింది. మళ్ళీ పెళ్ళి చేసుకోమని ఎన్నిసార్లు చెప్పినా వినలేదు. ఆ వచ్చే ఆవిడ పాపని సరిగ్గా చూస్తుందో లేదో? అని అయ్యగారి బెంగ. అందుకే పెళ్ళిమాట తల పెట్టరు ' అని కళ్ళు తుడుచుకుంది మహాలక్ష్మి. మహాలక్ష్మితోపాటు శారదకూడా కళ్లు వొత్తుకుంది.

డాక్టరుగారి కథ వినేసరికి శారదగుండె తరుక్కుపోయింది. డాక్టరుగారిమీద జాలివేసింది.

"మహాలక్ష్మి, పాప తల్లివైపు ఎవరూలేరా?"

"ఏమోనమ్మ. ఆ సంగతి ఎవరికీ తెలియదు. ఎవరో చెప్పుకుంటుంటే విన్నా. అమ్మగారు, అయ్యగారు ప్రేమించి పెళ్ళి చేసుకున్నారుట అని అను కుంటున్నారు."

"ఆయమ్మా! ఆయమ్మా! ఇవాల మంచిసినిమా వచ్చిందిట. మనం చూడ్డానికి వెళ్దాం. రా ఆయమ్మా" అంటూ గబగబా బయటనుండి లోప లికి పరుగెత్తుకుంటూ వచ్చిన పాప అన్న మాటతో ఆ సంభాషణ ఆగిపోయింది.

"అల్లాగే వెళ్దాం."

"మరి రా" అంటూ శారదచెయ్యి పుచ్చుకొని లాగింది.

"చక్కగా మంచి బట్టలువేసుకొని తల దువ్వుకొని వెళ్ళాలిగాని. యిల్లా వెడితేఅంతానవ్వుతారు".

"మరి అయితే తొందరగా కానీ" బుంగమూతి పెట్టి కోపంగా అంది పాప

"నా పాప మంచిది." పాప బుగ్గపై ముద్దుల వర్షంకురిపిస్తూ అంది శారద.

ఆ మాటకి పాపముఖంలో రంగులు మారాయి. "ఆయమ్మా! మా అమ్మకూడా యిల్లాగే అనేది. అమ్మ ఎక్కడవుందో నీకు తెలుసా ఆయమ్మా! మహాలక్ష్మి పిల్లలేదు. నాకు అమ్మవుంది. నీకు అమ్మలేదు. మీ అమ్మ చచ్చిపోయింది అంటుంది. నిజంగా మా అమ్మ చచ్చిపోయిందా. ఆయమ్మా!" జాలిగా శారదవైపు చూస్తూ అంది పాప.

పాప మాటలకు శారద మనస్సు విలవిల్లాడి పోయింది. కళ్ళవెంట అప్రయత్నంగా నీళ్ళు కారాయి. పాపకి ఏం సమాధానం చెప్పాలో తెలియక పాపవంక చూస్తూ కూర్చుంది.

"ఏంటి ఆయమ్మా? ఏడుస్తున్నా వెందుకు?" శారద బుగ్గలపై కారుతున్న నీళ్ళని తన చిన్న చేతులతో తుడుస్తూ అంది పాప.

"అబ్బే ఏమిలేదు. రా నీకు బట్టలువేస్తాను" అంటూ పాపని ఎత్తుకొని పైకి వెళ్ళింది శారద.

* * *

గడియారం పన్నెండుగంటలు కొట్టింది. టక్, టక్ మని బూట్ల చప్పుడు చేసుకుంటూవచ్చాడు మాధవరావు. పాప ఆటల్లో లీనమైంది. శారదపత్రిక తిరగేస్తూకుర్చీలోకూర్చుంది. మాధవరావు పాపవైపు చూసితృప్తిగా నిట్టూర్పువిడిచి గదిలోకి వెళ్ళాడు. చదువుతున్న పత్రిక టేబులుమీద పెట్టి లోపలికి వెళ్ళిందిశారద. మాధవరావు బట్టలుమార్చుకొని కాళ్లు చేతులు కడుక్కొని వంట ఇంట్లో అడుగుపెట్టి ఆశ్చర్యపోయాడు.

కంచంలో అన్నంపెడుతున్న శారద ముఖంవైపు పరిశీలనగా చూశాడు. బాధగా నోట్లో ఏదో గొణుక్కు న్నాడు. తను వచ్చి యిన్నాళ్ళైనా కనీసం కన్ను ఎత్తి అయినా చూడని మాధవరావు. ఈరోజు తననే పరిశీలనగా చూస్తున్నందుకు ఆశ్చర్య పోయిందిశారద. మాధవరావు చూపులనుండి తప్పించుకుంటూ "అన్నం చల్లారిపోతోంది" తల వంచుకొని అంది.

తన పొరపాటును గ్రహించుకొని మౌనంగా వెళ్ళి కూర్చున్నాడు. "మీకు ఎందుకు ఈ శ్రమ" అన్నం కలుపుతూ అన్నాడు.

"ఇందులో శ్రమ యేముంది."

"ఇవాళ ఒక్కనాటిది కాదుగా ఇది. నా జీ[illegible] తాంతం వుండేదానికి మీకు శ్రమ ఎందుకు?" అన్నాడు బాధగా.

అతని ప్రశ్నకి ఏం సమాధానం చెప్పాలో తె[illegible] యక మౌనంగా నిలబడింది." రేపు మానాన్నగారు వస్తున్నారు." సంభాషణమార్చే ఉద్దేశంతో బెరుగ్గా అంది.

"మంచిది. మరి మీ అమ్మగారు?"

"లేదు" శారద గొంతు జీరపోయింది.

శారద గొంతులో జీరను గుర్తించి "క్షమిం చండి. మీ మనసు బాధపెట్టాను." మజ్జిగ అన్నం కలుపుతూ అన్నాడు.

"పరవాలేదు తెలియని విషయాన్ని అడగటంలో తప్పులేదు." అంది.

"మా బాధని అర్థంచేసుకున్నారు కాబట్టే పాపని మళ్ళీ మనిషిని చేశారు. పాప మళ్ళీ యిల్లాఅవ తుందనుకోలేదు. మీరు వచ్చిందగ్గరనుండి నాకు కొంత శాంతిగావుంది. మీలో ఏముందో ఏమోగాని పాప అమ్మా అని అడగటంలేదు." చెయ్యి కడు క్కొని లేస్తూ అన్నాడు.

శారద ఉలిక్కి పడింది మాధవరావు మాటలకి.

అప్పుడే అన్నం తినివస్తున్న తండ్రిని చూ[illegible] "నాన్నా! నాన్నా! ఈ బొమ్మలు చూడు. ఎంత మంచి బొమ్మకొన్నదో ఆయమ్మ! నాన్నా! యీ బొమ్మకి కీయిస్తే బలే ఎగురుతుంది." అంటూ బొమ్మకి కీ యిచ్చి దానితోపాటు తనూ ఎగురుతూ చప్పట్లుకొట్టింది పాప. పాపని ప్రేమగా దగ్గరకి తీసుకొని ముద్దుపెట్టుకున్నాడు డాక్టర్.

"నాన్నా! ఆయమ్మ మంచిది కదూ?" తండ్రి ముఖంలోకి చూస్తూ అంది పాప.

"... ... ..."

"చెప్పునాన్నా! ఆయమ్మ మంచిదికదూ?" రెట్టించింది.


"అవును. చాలా మంచిది ఆయమ్మ."

అప్పుడే లోపలనుండి వొస్తున్న శారద, మాధవ రావు మాటలు విని ఆశ్చర్య పోయింది.

"ఏమిటి డాక్టరుగారు ఈ రోజు యిల్లా మాట్లాడ తున్నారేమిటి?" అని మనస్సులో అనుకుం[illegible] శారద.

"ఆడుకోపాప మరి నేను వెళ్ళివస్తాను" కూతుర్ని క్రిందకి దించి గదిలోకి వెళ్ళి బట్టలు మార్చుకొ[illegible] వెళ్ళాడు మాధవరావు.

ఆ రోజు రాత్రి శారదకి చాలాసేపు నిద్ర పట్ట లేదు. మాధవరావుని గురించి ఆలోచిస్తూ పడు కుంది. ఎప్పుడూ కన్ను ఎత్తి చూడని డాక్టర్ ఆ రోజు తన్ని ఎందుకింత పరీక్షగా చూశాడు. చాల



ఖచ్చితంగా సరిగా సమాధానం చెప్పే డాక్టర్ తనతో ఎంతసేపు మాట్లాడారు! ఎందుకో! అయమ్మ చాలా మంచిది. తను వచ్చాక తీరుబడిగా కూర్చుని పాపతో కబుర్లు చెప్పని డాక్టర్ యివాళ ఎందుకు దాగురించి పాపతో చెప్పారు. ఆలోచిస్తూ పడుకున్న శారదకి ఎప్పటికో నిద్ర పట్టింది.

* * *

కాల ప్రవాహంలో సంవత్సరం గడిచి పోయింది. గౌరీపతి రాకతో పాపకి ఎక్కడా తీరిక లేదు. గౌరిపతిని తాతయ్యా అంటూ ఆయన దగ్గర చాలా పద్యాలు, పాటలు నేర్చుకుంది. కూతురులో కలిగిన మార్పు చూసి ఆశ్చర్య పోయాడు మాధవ రావు. పాపకి ఐదో సంవత్సరం రావడంతో స్కూలుకి వెళ్ళటం మొదలు పెట్టింది.

సోఫాలో కూర్చుని ఏదో పుస్తకాన్ని తిరిగేస్తున్నాడు మాధవరావు. అప్పుడే హాల్లోకి వచ్చిన గౌరీపతిని చూసి "రండి మాస్టారు" అంటూ పిలిచాడు మాధవరావు. పాప తండ్రి పక్కన కూర్చొని బొమ్మల పుస్తకం చూస్తోంది.

"ఏమిటి మాస్టారు విశేషాలు" అంటూ సంభాషణ మొదలు పెట్టాడు డాక్టర్.

"ఆ ఏమున్నాయి. పాప బాగా చదువుధ్యాసలో పడింది. ఎప్పుడూ ఏదో చదువుతూ ఉంటుంది." పాపని చూస్తూ అన్నాడు గౌరిపతి.

"అల్లరి తగ్గలేదండి" కూతురువైపు ప్రేమగా చూస్తూ అన్నాడు.

"ఇంకా కొన్నాళ్ళుపోతే అదే తగ్గుతుంది."

* * *

చాలాసేపు ఇద్దరి మధ్య మౌనం రాజ్యం ఏలింది. గౌరీపతి చెప్పాలనుకున్న మాట చెప్పలేక పోతున్నాడు. ఏమైనా ఈ రోజు చెప్పి తీరాలి. అని నిశ్చయించుకున్నాడు. "డాక్టరుగారూ......"

"ఏమిటి మాస్టారు ఏదో అడగాలను కుంటున్నారు! అడగండి!" పుస్తకాన్ని టేబుల్‌మీద పడేసి అన్నాడు. డాక్టర్.

"అబ్బే ఏమీలేదు. మీతో ఓ చిన్న మాట చెబుదామని..."

"పరవాలేదు చెప్పండి. చెప్పటానికి సంశయిస్తున్నారు ఎందుకు!"

"పాప స్కూలుకి వెడుతున్నదిగా. తల్లిని గురించి పేచీలు కూడ పెట్టటం లేదు. పాప మీకు అలవాటేకదా! నేనూ పెద్దవాడినైనాను. దానికి పెళ్ళిచేసి ఒక యింటిదాన్ని చేసి నేను యింక విశ్రాంతిగా కృష్ణా, రామా అనుకుంటు ఉండవచ్చునని. ఇంక మేము మా వూరు వెళ్ళి పెళ్ళి ప్రయత్నాలు చెయ్యాలి. మీతో చెప్పి మీ అభిప్రాయం కనుక్కొని వెడదామనుకుంటున్నాను" ఇంక చెప్పవలసినది ఏమీ లేనట్టు డాక్టర్ ముఖంవైపు చూశాడు.

గౌరీపతి మాటలకి ఉలిక్కిపడ్డాడు మాధవరావు. ఎన్నాళ్ళు ఉంటారు! ఒక్కనాటితో తీరేది కాదుగా ఈ సమస్య. మా సుఖంకోసం ఆమె సుఖాన్ని నాశనం చేయటమా! నా స్వార్థంకోసం ఆమె జీవితాన్ని మోడు చేసుకుంటుందా? ఛీ! మనిషికి యింత స్వార్థం వుండకూడదు. కష్టకాలాల్లో వచ్చి మమ్మల్ని ఆదుకొని మళ్ళీ మమ్మల్ని మనుషులుగా చేసింది. శారద నిజంగా దేవత. శారద జీవితం యిల్లా నాశనం కాకూడదు. ఆమె పదికాలాలపాటు సుఖంగా ఉండాలి. దేవతలాంటి శారదకి మంచి భర్త రావాలి. శారద సుఖపడాలి అని ఆలోచించుకొని "మాస్టారు మాకేమి అభ్యంతరం లేదు. నిజంగా మీరు దేవతలు. మా కష్టాలుకూడ పంచుకొని మమ్మల్ని మళ్ళీ మనుషులుగా తయారు చేశారు. మీ ఋణం తీర్చుకోలేము. పాపని మళ్ళీ నేను యిల్లా చూస్తాననుకోలేదు. పాప మళ్ళీ మనిషైందంటే అదంతా మీ అమ్మాయి చలవే. మీరు మమ్మల్ని విడిచి వెడతానంటే నాకు చాలా బాధగా ఉంది. మీ ఋణం ఎప్పటికి తీర్చుకోలేము మాస్టారు." ఆవేదనతో అన్నాడు మాధవ రావు.

"నాన్నా! ఎవరు నాన్నా వెళ్ళేది!" తండ్రి మాటలు అర్థంకాక అంది పాప.

"అయమ్మ. తాతగారు వాళ్ళ వూరు వెడుతున్నారు."

"ఎప్పుడు వస్తారు."

"ఇంక రారమ్మ. అక్కడే వుంటారు" బాధగా అన్నాడు మాధవరావు.

"అయమ్మ, తాతగారు వూరు వెళ్ళిపోతే ఏలా, నాకు అన్నం ఎవరు పెడ్తారు. నన్ను స్కూలుకి ఎవరు తీసికెడ్తారు. మరి నాకు పద్యాలు. పాటలు అవ్వి ఎవరు చెబుతారు నాన్నా!" ఏడుస్తూ అంది పాప.

"నేనున్నాగా" బాధగా అన్నాడు డాక్టర్.

"ఉహూ! నువ్వు హాస్పిటల్‌కి వెడ్తావుగా! నాకు అయమ్మే కావాలి. అయమ్మతో నేనూ వెడ్తాను." పెద్దగా ఏడుస్తూ అంది.

పాప ఏడుపు విని గదిలోంచి బయటికి వచ్చి "ఎందుకు పాపా ఏడుస్తున్నావు" పాపని దగ్గరకు తీసుకుంటూ అంది శారద.

"అయమ్మా! నువ్వు, తాతయ్యా మీ వూరు వెళ్ళిపోతారని నాన్న చెబుతున్నారు అయమ్మా! నిజంగా నువ్వు నన్ను వొదిలిపెట్టి వెళ్ళిపోతావా? నువ్వు వెళ్ళవద్దు. అయమ్మా! నేను మా వూరు వెళ్ళనని చెప్పు." శారద ముఖం తనవైపు తిప్పుకొని వెక్కివెక్కి ఏడుస్తూ అంది.

"నిన్ను విడిచి నేను ఎక్కడికి వెళ్ళను పాపా!" బొంగురుపోయిన గొంతుతో అంది శారద.

"అయమ్మ మంచిది. తాతయ్యా అయమ్మ ఎప్పుడూ యిక్కడే ఉంటుంది. అయమ్మని యిక్కడే ఉండమని చెప్పు నాన్నా!"

కూతురికి ఏం సమాధానం చెప్పాలో తెలియక మౌనంగా తలవొంచుకొని కూర్చున్నాడు డాక్టర్ మాధవరావు.

మాధవరావు మౌనాన్ని చూసి యింక మాటలు పెంచటం యిష్టంలేక "చాలా ప్రొద్దుపోయింది. వస్తా" అంటూ గదిలోకి వెళ్ళాడు గౌరీపతి.

తండ్రి నుంచి ఏ సమాధానం రాకపోవటం చూసి శారద చేతుల్లోనుంచి దిగి తండ్రి దగ్గరకి వచ్చి "నాన్నా! ఆయమ్మని ఉండమని చెప్పు నాన్నా!"

"... ... ..."

"చెప్పు నాన్నా"

"పాపా! ఏమిటీ పి గోల పోయిపడుకో!" పాప బాధ చూడలేక కోపంతో కఠినంగా అన్నారు డాక్టర్.

తండ్రి కోపం చూసి భయపడి శారదని కౌగి

# కవిత్వం కత్తులు దూస్తుంది

నా కవిత్వం కత్తులుదూస్తుంది
జనంలోని బధిరత్వాన్ని పరిమార్చి
అంతరంగంలోని ఆర్ద్రతని కదల్చి
నవచైతన్యాన్ని రేపుతుంది రాజుతుంది

నా కవిత్వం కరుణరసవాహినై పారుతుంది
ఎండిన గుండెల ఎడారుల్లో ప్రవహించి
మంచులాంటి జటీ భూతాల్ని కరగించి
నిండైన జీవనాన్ని నెలకొల్పుతుంది.

నా కవిత్వం శతఘ్నిగా ప్రేలుతుంది
స్వార్థాన్ని, పరపీడనత్వాన్ని
హతమారుస్తుంది

నా కవిత్వం అగ్నిలా వ్యాపిస్తుంది
దానవులందర్నీ బూడిదచేసి
దైన్యాన్ని, హైన్యాన్ని మటుమాయంచేసి
జీవితాన్ని విటారుగా నిలబెడుతుంది.

నా కవిత్వం వెన్నెల్లా జాలువారుతుంది
వివేకాన్ని ఉషోదయంలా ఆవిర్భవింప
చేస్తుంది

నా కవిత్వం మల్లెలా గుబాళిస్తుంది
హృదయంలో స్నేహసౌగంధాన్ని
వెలయిస్తుంది

నా కవిత్వం నా గుండె పలికేనాదం
జనసందోహాల నినాదం
నా కవిత్వం జనానికి
ఆ గతలోకానికి, సౌభాగ్యానికి
పీరాజప మొపగే మంగళనాదం

— సి. బాబూరావు

లించుకున్నది. పాపని గుండెలకి హత్తుకొని పైకి వెళ్ళింది శారద.

పాపని ఎత్తుకొని వెళుతున్న శారదను చూసి బాధగా నిట్టూర్పు విడిచాడు డాక్టర్.

పాపని పక్కమీద పడుకోబెట్టి కళ్ళు తుడుచుకుంది శారద. పాపకి నాకు ఏమిటి అనుబంధం? ఏజన్మ రక్త సంబంధమో? పాపకి, నాకు ఏమిటి అనుబంధం నేను ఆయావిగాని, పాపకి ఏమీ కానుగా! మరి ఎందుకో యింత మమత. అయా అందరు నాకు మల్లేఉంటారా? ఏమోమరి. పాపకి ఆయమ్మలంటే ఎంత భయం. నేనంటే పాపకి భయంలేదు. డాక్టర్‌గారి దగ్గరకన్నా నాదగ్గర పాపకి చనువు ఎక్కువ. ఒక్క సంవత్సరంలో పాప నాతో ఎలా పెనవేసుకు పోయిందే. నామీద ఎంత మమత పెంచుకున్నది. నేను పాపకి ఏమౌతానని. అయినా నాకు పాప మీద యింత ప్రేమ ఎందుకో?

నేనెవర్ని? పాప ఎవరు? ఏమిటీ అనుబంధం. నన్ను విడిచి పాప ఒక్క క్షణంకూడ ఉండలేదు. నేను లేకపోతే పాప బ్రతుకగలదా? ఛీ ఏమిటీ ఈ పాడు ఆలోచన. అమాయకురాలైన పాపని విడిచి నేను ఎక్కడికి వెళ్ళలేను. పాపలేనిదే నేను బ్రతకలేను. పాపకోసం నేను ఏమైనా చేస్తాను." అని నిశ్చయించుకొని ఆ రాత్రి సుఖంగా నిద్రపోయింది, శారద.

* * *

"పాపా! అన్నం తిందువుగాని రామ్మా! చూడు ఎంత ప్రొద్దుపోయింది. నువ్వు చాలా మంచిదానివి కదూ!" రాత్రి తొమ్మిదైనా ఆరోజు పాప అన్నం తినలేదు. పాపని బతిమాలుతూ అంది శారద.

"నేను తినను నాకు అన్నం వొద్దు" అని విసురుగా వెళ్ళి మంచంమీద పడుకుంది పాప. శారద ఎంత బ్రతిమాలిన అన్నం తినలేదు. పాప మొండితనం తెలిసిన శారద పాపని రెట్టించటం యిష్టంలేక లైటు ఆర్పి పడుకుంది.

ఒక్కరోజులో పాపలో ఎంతమార్పు వచ్చింది. ఈ రోజు స్కూలుకికూడా వెళ్ళలేదు. పాప ప్రొద్దుటినుండీకూడా అన్నం తినలేదు. ఒళ్ళు కొంచెం వేడిగా వున్నది. నేను పిలిచినా పలకటంలేదు! ఎప్పుడూ నన్ను వొదలకుండా తిరిగేపాప ఈరోజు ఎందుకని నా దగ్గరకు రావటంలేదు. నేనేం చేశాను. ఒక్కరోజు పాప నాతో మాట్లాడకపోతే ఎంత వెలితిగావుంది నాకు. నేను పాపని విడిచి వుండలేను. పాపతో మాట్లాడకుండా ఉండలేను భగవాన్! నన్ను పాపని విడదీయకు.

డాక్టరుగారు ఈరోజు ఎందుకు అల్లా ఉన్నారు. పాపని ఎందుకని అల్లా కసురుకున్నారు, ఎన్నడూ పాపని ఒక్కమాటకూడ అని ఎరగనివారు. పాప స్కూలుకి వెళ్ళనంటే ఎందుకు అల్లా మాట్లాడారు. ఎన్నిసార్లు స్కూలు మానేయలేదు' ఇందాక అంతే. పాప అన్నంతిననంటే కోపంతో ఎల్లాకొట్టారో పాపని తలచుకుంటే ఎంతబాధ. పాప బుగ్గలపై తండ్రిచేతి వేళ్ళ గుర్తు ఎల్లాపడిందో! బుగ్గలు ఎలా కందిపోయాయి పాప అన్న మాటలు యింకా నా చెవిలోమారుమ్రోగుతున్నాయి. "నాన్నా! కొట్టకు నాన్నా! నేను యింక అల్లరిచేయనునాన్నా! నాకు అమ్మ కావాలి. ఆ యమ్మను వెళ్ళిపొమ్మను నాన్నా! నాకు ఆయమ్మ వద్దు. నాకు అమ్మేకావాలి. అమ్మ ఎక్కడున్నదో చెప్పు నాన్నా! నేను అమ్మ దగ్గరకువెళతాను." ఏడుస్తూ అంది పాప.

"పాప ఏమిటి పేగోల. ఛీ! అమ్మాలేదు. బొమ్మాలేదు. నోరుముయ్యి" కోపంతో ఒక్కటి తగిలించాడు మాధవరావు.

"ఏమండీ ఎందుకు పాపని అలా చిత్రవధ చేస్తారు? ఏం చేసింది? పాప అన్నం తిననంది కొంచెంసేపు ఆగితే తనే వస్తుంది అన్నం పెట్టమని. చూడండి పాపబుగ్గలు ఎల్లాకందిపోయాయో" అంది శారద.

"చూడు పాపా ఏడవకు. దా!" అంటూ ఎత్తుకుంది.

"ఆ యమ్మా! అమ్మ కావాలి. నువ్వు వెళ్ళి పోతే నన్ను ఎవరు చూస్తారు. నాన్నగారు కొ… తారు. నువ్వు మీ ఊరు వెళ్తావు. మరి నా కన్నం ఎవరు పెడ్తారు. అమ్మ ఎక్కడుందో ఆయమ్మ… చెప్పు ఆయమ్మ!" వెక్కి వెక్కి ఏడుస్తూ అంది పాప.


"అమ్మ వొస్తుంది. నా మాటవిని అన్నం తిందువుగాని రామ్మా."

"ఊహూ! అమ్మ వచ్చాకే అన్నం తింటాను" శారద ఎంత బ్రతిమాలినా పాప పట్టువదలేదు.

మంచంమీద పడుకొని కిటికీల్లోంచి బయటికి చూస్తూ పడుకుంది. ఆకాశం అంతా బాగా మబ్బు పట్టింది. బాగా ఉరుములు, మెరుపులు, వాతావరణం చాలా భయంగా ఉంది. ఏ క్షణంలోనైనా వర్షం పడవచ్చు. చలగా గాలి వీస్తోంది, శారద లేచి కిటికీ తలుపులు వేసి పాప నుదిటిమీద చెయ్యివేసింది. వెచ్చగా ఉంది. శారద చెంపమీద కన్నీరు కారు తోంది. పాపకి దుప్పటికప్పి ప్రక్కనే కూర్చుంది. పాప ఏదో కలవరిస్తోంది. బయట వర్షం చప్పుడు వల్ల ఏమిటో అర్థంకాలేదు. పాప నుదిటిమీదపడ్డ ముంగురు పైకి తోస్తూ కూర్చుంది. గడియారం పన్నెండుకొట్టింది. ఒక్క పెద్ద మెరుపు మెరిసింది. వెంటనే ఎక్కడో పిడుగుపడింది. "అమ్మా" అంటూ పాప పెద్ద కేక పెట్టి ఉలిక్కిపడి లేచింది. పాపని గట్టిగా కౌగలించుకొని "భయంలేదు పాపా! నీ దగ్గరే ఉన్నాగా! పడుకోమ్మా నేను యిక్కడే ఉంటాను. నేనున్నాగా భయం లేదులే" పాపని ఒళ్లో పడుకోబెట్టుకొని అంది శారద.

పాప శారద ఒళ్ళో పడుకొని నిద్రపోయింది. వర్షం కొంచెం తగ్గింది. గడియారం ఒకటి కొట్టింది. పాప వొళ్ళు కాలిపోతోంది. మధ్య మధ్య కలవరిస్తోంది. శారద పాప ముఖంలోకి చూసింది. భయం వేసింది. పాపని మంచంమీద పడుకోబెట్టి దుప్పటి కప్పి నెమ్మదిగా క్రిందికి వచ్చింది. చలిగాలి వీస్తోంది అనుకొని పైట నిండుగా కప్పుకొని మాధవరావు గదివైపువెళ్ళింది. తలుపు వేసివుంది. నెమ్మదిగా తలుపునెట్టి లోపలికి వెళ్ళింది. గదిలో లైటువేసివుంది. మాధవరావు టేబుల్ మీద తల పెట్టుకొని పడుకున్నారు. రెండడుగులు ముందుకు వేసింది. మాధవరావు చెంపలమీద కన్నీరు కారుతోంది. టేబుల్‌మీద పరీక్షగా చూసింది. భార్యాభర్తలు మధ్యలో చిన్నపాప ఉన్న ఫొటో ఉంది. ఆత్రంగా ఫొటోవైపు పరీక్షగా చూసింది. శారదకు గుండె ఆగినంత పనైంది. ఫొటోక్రింద పేరుచూసింది. సందేహం లేదు కాంతే. కళ్ళు పెద్దవి చేసుకొని ఫొటో చూసింది. దుఃఖం ఆగలేదు. కన్నీటిని అపుకొటానికి విశ్వప్రయత్నం చేసింది. 'కాంతి' అంటూ వెక్కివెక్కి ఏడుస్తూ నిలబడింది.

ఆ ఏడుపు విని వులిక్కిపడి లేచాడు మాధవరావు. "ఎవరూ? శారదా! నువ్వా! ఏమిటి ఇంత రాత్రిపూట ఒంటరిగా యిక్కడికి ఎందుకు వచ్చావు? అరే! అదేమిటి? ఎందుకు ఏడ…



ఇద్దరు పెద్దమనుషులు విజయవాడలో మూడవ నంబరు సిటీబస్సు సత్యనారాయణపురంలోఎక్కి గాంధీపార్క్ దగ్గర దిగారు. అందులో ఒకాయన గాంధీపార్కువద్ద కండక్టరును ఇలా దులిపి మరీదిగాడు:

"ఏం సిటీబస్సులు ఏంలోకమయ్యా? మరీ ఇంత ఓవర్‌లోడా? నేను సెంటర్ దగర దిగాల్సివుంటే ఇక్కడవరకు దిగటానికి వీలుపడలేదు. చచ్చినట్టు సెంటరుకు నడచి పోవాల్సిందే. నిజానికి అక్కడవరకూ అయ్యే బస్సుఛార్జీ నీదగ్గర వసూలు చెయ్యాలి" అని కండక్టరు ఎందుకనో మరి ఊరుకున్నాడు.

"మీరు కండక్టరునుబలే జాడించారు"అని ఆయన్ను అభినందించాడు ప్రక్కనాయన.

"క్షమించాలి, అసలు నేను దిగవల్సింది గాంధీపార్కుదగ్గరే. అయితే సెంటరువరకే టికెట్టుతీసుకున్నాను. ఇది మనలో మన మాటగామాత్రం వుంచండిసుమా" అన్నాడా పెద్దమనిషి పక్కనాయన ఆవలించేస్తుండగా.

స్తున్నావు. చెప్పు?" ఆదుర్దాతో బిగ్గరగా అన్నాడు డాక్టర్.

మాధవరావు మాటలు విని గదిలోంచి బయటికి వచ్చాడు గౌరీపతి. శారద మాటలు విని గుమ్మం దగ్గర ఆగిపోయాడు.

"ఈమేనా మీ భార్య!" ఫోటో చూపిస్తూ అంది.

"అవును. నీకు తెలుసా!" ఆశ్చర్యంగా అడిగాడు డాక్టర్.

"తెలుసు. మే మిద్దరం అక్కాచెల్లెళ్ళం. ఒక రక్తం పంచుకొని పుట్టినవాళ్ళం ప్రేమించి పెళ్ళి చేసుకున్నమీరు మా అక్కని ఎందుకు చంపారు. చెప్పండి? మమ్మల్నెందుకు యింత చిత్రవధ చేస్తారు. మూడు రోజుల ముచ్చటకోసమేనా ప్రేమించి పెళ్ళి చేసుకున్నది...

"శారదా"... నిజం తెలుసుకోకుండా మనిషిని బాధ పెట్టటం మంచిదికాదు శారదా! మా పెళ్ళికాక ముందు మీకు తెలియచేయమన్నాను. మీకు తెలియజేస్తే మీనాన్నగారు యిష్టపడరని పెళ్ళిచేసుకున్నాక తెలియజేద్దామంది. నేను ఎన్నోవిధాల చెప్పాను. కాని వినలేదు. మాపెళ్ళిఅయినాక మీ నాన్నగారికి ఉత్తరం వ్రాసింది. డబ్బుకూడా పంపింది. కాని పంపిన డబ్బు వెంటనే తిరిగివొచ్చింది. పోనీ మనమేవెళ్దామన్నాను. మీఅక్కయ్య అభిమానంగలమనిషి. పిలవందే వెళ్ళకూడదంది. ఒక సంవత్సరం మామూలుగా గడిచిపోయింది. తరువాత పాప పుట్టింది. పాప పుట్టాక మీకు ఉత్తరం వ్రాసింది. మీరు తప్పకుండా వస్తారని ఆశతో రోజూ ఎదురుచూచేది. కాని ఒకరోజు తను వ్రాసిన ఉత్తరం తిరిగి వచ్చింది. అప్పటినుండి జీవితంమీద విరక్తి పుట్టింది. తనమీద ఎంతో ఆశ పెట్టుకున్న తన వాళ్ళకి అన్యాయం చేసాననేది. తనవల్ల మీనాన్నగారు అవమానాలతో ఆ వూరు విడిచి వెళ్ళిపోయారు అంది. తల్లిలేని అమ్మల్ని ఎంతో ప్రేమతో పెంచి పెద్ద చేసిన తండ్రిని అవమానాల పాలు చేశానని. విలపించేది.

వాళ్ళు అప్పటికైనా విన్ను చూడటానికి వస్తారు. పోనీ మనమే వాళ్ళు ఎక్కడవున్నది తెలుసుకొని వెళ్ళి క్షమార్పణ కోరుకుందాం రమ్మని బతిమాలాను. నా ముఖం మా నాన్నకి చూపలేను. అని విలపించేది. నేను ఏం చేసేది. ఏమి అనలేక పోయేవాణ్ణి. పాపకి అన్యాయం చెయ్యవద్దని చెప్పి ఆ దిగులుతోనే పోయింది." చెప్పటం ఆపి కళ్ళు తుడుచుకున్నాడు మాధవరావు.

"క్షమించండి. నిజంతెలుసుకోకుండా మిమ్మల్ని నిందించాను." కళ్లు వొత్తుకుంటూ అంది శారద.

"నాకు తెలుసు శారదా! నన్ను మీరు అర్థం చేసుకుంటారని ఇప్పటికైనా నిజం తెలుసుకున్నావు నాకు అంతేచాలు. మీరు ఎప్పటికైనా నా యింటికి వస్తారని. పాపని మీకు అప్పచెప్పి నాదారిన నేను పోతాను. అందుకే యిన్నాళ్ళు మీ కోసం ఎదురు చూస్తూ ఉన్నాను. పాపకోసం నువ్వే వచ్చావు గాదా!" బాధగా అన్నాడు.

వాన వెలిసింది. ఇన్నాళ్ళబట్టి అణచుకున్న దుఃఖం ఆవేశంతో ఒక్కసారి బయటికి వచ్చింది. గౌరీపతికి. కన్నీటిని తుడుచుకొని గదిలోకి వెళ్ళి

"బాబూ! మధూ" అంటూ ఆప్యాయంగా కౌగిలించుకున్నాడు.

"మామగారూ..."

"అంతా విన్నాను. నాయనా! నా శాంతను చంపినవాణ్ని నేను. నాకు శాంతిలేదు. బాబూ! నన్ను క్షమించు మధూ" ఏడుస్తూ అన్నాడు.

"శాంతిని ఎవ్వరూ చంపలేదు. దాని మొండితనమే దాని జీవితాన్ని నాశనం చేసింది. మనకి అశాంతిని మిగిల్చింది. మామగారు పాపని చెతుక్కుంటూ వచ్చారు. పాపని, ఈ ఆస్తిని మీరు తీసుకోండి. నేను ఎక్కడికైనా వెళ్ళిపోతాను. అప్పుడుగాని నాకు శాంతిలేదు" బాధని అణిచిపెట్టి పైకి గంభీరంగా అన్నాడు.

"మధూ! పాపని విడిచి నువ్వు ఎక్కడికివెళ్ళినా నీకు శాంతి ఉండదు. పాపకి తల్లిలేని లోటు తీర్చాలి. అప్పుడుగాని నీకు శాంతి ఉండదు.

"మామగారూ! పాపకి తల్లిలేనిలోటు ఎవ్వరు తీర్చలేరు."

"తీర్చగలరు. చూడుమధూ! ఆ లోటు ఎవరు తీర్చగలరో నేను చెబుతాను. పాప శారదతో విడలేని అనుబంధాన్ని పెంచుకుంది. శారదకూడా పాపంటే ఎనలేని ప్రేమ. మనం వాళ్ళని విడదీయలేము. నామాట కాదనకు. శారదకి ఎల్లాగో పెళ్ళి చేద్దామనుకుంటున్నాను. నీకు అభ్యంతరంలేకపోతే నీకే యిచ్చిచేస్తాను. పాపకు అన్యాయం చేయకు. వాళ్ళని విడదీయకు బాబూ!" ప్రాధేయపడుతూ అన్నాడు గౌరీపతి.

"క్షమించండి. నాకు మళ్ళీ సంసారబంధం వేయకండి. నా జీవితాన్ని ఇలా ప్రజాసేవచేస్తూ గడుపుతాను. నా కోరికల్లా ఒక్కటే పాప సుఖంగా ఉండాలి. నా దగ్గర పాపకి సుఖంలేదు. పాప మీ దగ్గరఉంటే యింక నాకు యే బాధలేదు."

"పాపకోసమన్నా నామాట విను నాయనా! చూడు మధూ! ఒక్క మాట విను పిల్లలకి తండ్రి ప్రేమ, తల్లి ప్రేమ రెండూ అవసరం. పాపకు నువ్వుకావాలి, శారదా కావాలి. మీ యిద్దరిలో ఎవరి ప్రేమ కరువైనా పాపకి సుఖంలేదు. మీకు శాంతి ఉండదు. ఇన్నాళ్ళు మీ ఇద్దరు ఒక్కచోటవుంటే పాపకి యెంత హాయిగా వుందో నేను చెప్పలేను. మేము వెడతామని తెలిశాక పాపలో యెంత మార్పు వచ్చిందో ఆలోచించుకో. పసిపిల్లను బాధించకు, నామాట కాదనకు" గౌరీపతి అన్నాడు.

"అయమ్మా!" పైనుంచి పాప ఏడుస్తూ వస్తూ పిలిచింది.

"ఏం కావాలి పాపా!" పాపని దగ్గరకి తీసుకుంటూ అంది శారద, "అబ్బా ఒళ్ళు వేడిగానే ఉందే." అప్పటికి తను డాక్టర్ గదిలోకి ఎందుకు వచ్చిందో గుర్తుకువచ్చింది. "ఏమండీ! పాపకి జ్వరం వచ్చింది." అంటూ మాధవరావు దగ్గరకు వచ్చింది.

"ఏది అంటూ పాపని దగ్గరకి తీసుకున్నాడు. టెంపరేచర్ చూచి మందు యిచ్చాడు.

"నాన్నా!"

"ఏంకావాలి పాపా! చెప్పమ్మా!" కూతురి ముంగురులు సవరిస్తూ అన్నాడు.

"అమ్మ కావాలి. లేకపోతే అయమ్మని ఉండమని చెప్పు నాన్నా!" జాలిగా తండ్రి కళ్ళలోకి చూస్తూ అంది.


"............"

"ఏం నాన్నా! మాట్లాడవా? నాతో" రెట్టించింది పాప.

"నీకు అమ్మ కావాలా! అయమ్మకావాలా! ఎవరు కావాలో చెప్పమ్మ" పాప పక్కన కూర్చుంటు అన్నాడు గౌరీపతి.

"ఇద్దరూ కావాలి తాతయ్యా.

"మధూ! పాప కోరికను కాదనకు."



"పాపా! నీకు అమ్మని యిస్తేగాని నామీద కోపం పోదా" ఆప్యాయంగా అన్నాడు మాధవరావు.

"ఊఁ ఎక్కడుంది నాన్నా అమ్మా."

వాన బాగా వెలిసింది. నల్లని మబ్బులు వీడి ఆకాశం తెల్లని మబ్బులతో నిర్మలంగా ఉంది తెల్లవారింది. తూర్పు దిక్కున సూర్యుడు తన వెచ్చని కిరణాలతో ప్రకృతినంతా మేలుకొలుపుతూ అప్పుడే బయటికి వొస్తున్నాడు. పక్షులు కిల కిలా రవములతో తమ దినచర్యకు వొళ్లు విరుచుకుంటూ బయలుదేరాయి. శారద పాపకి హార్లిక్సు కలపటానికి వంటయింట్లోకి వెళ్ళింది. గౌరీపతి నోట్లో పుల్లపెట్టుకొని బయటికి వెళ్ళాడు.

"నాన్నా! అమ్మా: ఏది?" అంది పాప.

పాపవైపు చిరునవ్వుతో చూస్తూ "రా! అమ్మ దగ్గరకి తీసుకొని వెడతాను" అంటూ పాపని ఎత్తుకొని వంటయింట్లోకి వెళ్ళాడు. మాధవరావు "మీ అమ్మఅక్కడ ఉంది వెళ్ళు".

పాప హార్లిక్సు కలుపుతున్న శారదను చూసి "ఆయమ్మాగా నాన్నా?"

"ఇంక నీకు అమ్మ! ఇంక నువ్వు ఆయమ్మా అని పిలవకు. అమ్మా అని పిలు." పాపని బుజ్జగిస్తూ అని, నవ్వుతూ శారదవైపు చూశాడు మాధవరావు.

"శారద సిగ్గుతో మొగ్గలా ముడుచుకుపోయింది.

"ఆయమ్మని అమ్మా అని పిలిస్తే పలుకుతుందా నాన్నా?" అమాయకంగా అంది.

"పిలు పలుకుతుంది."

"అమ్మా!" అంటూ శారద దగ్గరకు వచ్చింది పాప. పాపని గుండెలకు హత్తుకొని ముద్దు పెట్టుకొంది శారద. "మనల్ని ఎవరూ విడదీయలేరు పాపా" అంది ఆనందంతో.

"తల్లీ, కూతుళ్ళు యిద్దరూ ఆనందంతో నాకు కాఫీ యివ్వటం మర్చిపోయేరు" నవ్వుతూ అన్నాడు డాక్టర్ మాధవరావు.

"అమ్మా! శారదమ్మ తల్లీ! సంసారగొడవల్లో పడి ఈ పెద్దవాడ్ని మర్చిపోకు." అప్పుడే లోపలికి వస్తూ అన్నాడు గౌరీపతి.

"పాప గొడవలోపడి శారద నన్ను మర్చిపోయింది మామగారు. దాదాపు ఎనిమిది అవుతోంది. యింతవరకు మనకు కాఫీ కూడ యివ్వలేదు." శారదవంక చిలిపిగా చూస్తూ మామగారికి ఫిర్యాదు చేశాడు డాక్టర్ మాధవరావు.

"ఆ తల్లీ కూతుళ్ళ ఆనందాన్ని వేరుచేయటం ఎందుకులే నాయనా! మనము ఆ హోటల్‌కి వెళ్దాంరా!" ఎంతకీ కాఫీ రాకపోవటంతో నీరసంగా కుర్చీలోంచి లేస్తూ అన్నాడు గౌరీపతి.

తండ్రిమాటలు విని తన పొరపాటుకి సిగ్గుపడుతూ పాపని క్రిందికి దింపి "తాతయ్యతో కాఫీ తెస్తున్నానని చెప్పిరా! "పాపా!" అంది శారద.

"తాతయ్యా! అమ్మ కాఫీ తెస్తోంది, ఉండు."

పాప మాటలు అర్థంకాక విస్తుపోయి చూస్తూ నిలబడింది, మహాలక్ష్మి. శారద కాఫీతెచ్చి మాధవరావుకి, గౌరీపతికి పాపకి యిచ్చింది.

"కాఫీ చాలా బాగుంది శారదా!" శారదని మెచ్చుకుంటూ అన్నాడు మాధవరావు.

చిరునవ్వు నవ్వింది శారద.

శారద ముఖంలో చిరునవ్వుని చూసి తృప్తిగా నిట్టూర్పు విడిచాడు గౌరీపతి.

"మహాలక్ష్మి నాకూ అమ్మ ఉంది." గర్వంగా అంది పాప.

పాప మాటలవల్ల నిజాన్ని గ్రహించి మహాలక్ష్మి నోరు తెరుచుకొని చూస్తూ నిలబడింది. నోట్లోఎన్ని ఈగలు దూరుతున్నాయో గమనించకుండా కొయ్యబొమ్మలా నిలబడింది.

★

# జాబులు జవాబులు

మదనకంటి ఈశ్వర, వెంకటగిరి.

ప్రశ్న:

భావ, అభ్యుదయ, దిగంబర, కవితా ప్రక్రియల స్వభావస్వరూపాలు తెలియజేయ గోరుచున్నాను?

జవాబు:

ఇది – స్థలమూ, సందర్భమూ కాదని మనవి.

చక్రవర్తుల వెంకటేశ్వరరావు, ఏలూరు.

ప్రశ్న:

అశాంతిని అరికట్టి, శాంతిని చేకూర్చి, ప్రశాంతిగా వుండునట్లు చేయు పోలీసులకు ప్రమాదానికి చిహ్నమైనటువంటి డేంజర్ కలర్ ఎరుపు టోపీలువాడటంలో మీ ఉద్దేశం?

జవాబు:

పోలీసులకు టోపీలు పెట్టిందినేనుకాదే! కాని, ఆశయం అదే అయినా ఆచరణలో మన పోలీసు వ్యవస్థ డేంజరు కలరుకు చిహ్నంగా లేదూ!

యం. చంద్రశేఖర్ రెడ్డి, జమ్మలమడుగు.

ప్రశ్న:

—ఏమండీ, మీ ఫొటో వుంటే. ప్లీజ్—

జవాబు:

వుంటేగదా – డియర్....

ప్రశ్న:

— విద్యార్థులకు మీరిచ్చే అమూల్య సందేశమేమిటో తెలపండి.

జవాబు:

సందర్భాలకు తగినట్టు సంచరించాలని మామూలుమాట

ఉదా॥ ప్రశ్నల శీర్షికకు ప్రశ్నలే అడగండి – అని.

పి. తాతారావు, కాకినాడ.

ప్రశ్న:

మీరు మొట్టమొదట ఏచిత్రానికి మాటలు వ్రాశారు?

జవాబు:

వాగ్దానం (శ్రీ ఆత్రేయగారితో కలిసి)

యన్. శ్రీలక్ష్మి, ఖమ్మం.

ప్రశ్న:

శ్రామికవర్గాన్ని దోపిడీచేస్తూ మేము శ్రామికవర్గ నాయకులమని పోజులిచ్చే బూర్జువా మెంటాలిటీగల (వి) నాయకులను గూర్చి మీ అభిప్రాయమేమిటి?

జవాబు:

వికి బ్రాకెట్లు తీసేసి ఆ నాయకులకు కలపటం.

యన్. శ్రీ లక్ష్మికనకరాజు, ఖమ్మం.

ప్రశ్న:

కార్మికవర్గాన్ని వర్గశత్రువు లెవరూ ఓడించజాలని శక్తిగా మార్చాలంటే సాధ్యమా? ఎట్లా?

జవాబు:

చైతన్యంతో కూడిన ఐక్యసంఘటిత శక్తిగా రూపొందాలి.

వి. సత్యనారాయణ, పెడన.

ప్రశ్న:

మనుషులు మారాలి చిత్రం మన కిచ్చే సందేశమేమిటి?

జవాబు:

మనుషులు-మనుషులుగా మారాలి అని.

కవితా కామేశ్వరశర్మ, అవనిగడ్డ.

ప్రశ్న:

ఈనాడు అమలుచేయాలని నిర్ణయించుకున్న కాంగ్రెస్ కార్యక్రమములకు కమ్యూనిస్టు తలపులకూ మధ్యతేడా యేమిటి?

జవాబు:

చాలా....యీనాటి కాంగ్రెస్ నిర్ణయాలు, కమ్యూనిస్టు తలపులలో కొన్నిటికి అక్షర మాత్రాలు.... యింకా గుణింతాలు వాక్యనిర్మాణాలు చాలా వున్నాయి.

— బొల్లిముంత శివరామకృష్ణ